


## ఆర్టీసీ బస్సునుండి జారిపడి వ్యక్తి మృతి



**కలిగిరి, డిశెంబర్25, ప్రభాతవార్త;** మండల కేంద్రమైన కలిగిరి సమీపంలో ఆర్టసీ బస్సుల్లో ప్రయాణిస్తున్న వ్యక్తి బస్సులోనుండి జారిపడి చనిపోయిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. కలిగిరి పోలీసులు తెలిపిన వివరాలమేరకు నెల్లూరు1డిపోకు చెందిన ఆర్టీసి బస్సులో ప్రయాణిస్తున్నకలిగిరి మండలం వెలగపాడుకు చెందిన షేక్ అబ్దుల్లా(45)అనేవ్యక్తి ఫుట్ బోర్డులోనుండి ప్రమాదవశాత్తు వెళ్లే బస్సులోనుండి జారి కిందపడి పోయినాడు. విషయం తెలుసుకున్న ఆర్టీసి సిబ్బంది బస్సు ఆపివేసి 108వాహనానికి ఫోన్ చేయగా అప్పటికే కింద పడిన వ్యక్తి మృతి చెందినట్లు 108శిబ్బంది తెలిపారు. విషయం తెలుసుకున్న కలిగిరి యస్ఐ కేసునమోదు చూసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు. కాగా మృతుడు బేల్దారి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటుండగా మృతునికి ఇద్దరు పిల్లలు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఇంటి యజమాని ప్రమాదంలో మృతి చేందడంతో తమను పోషించేది ఎవరంటూ రోదించడం చూపరులను కలరపడుతుంది.

## ఉదయగిరి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మేకపాటి

**ఉదయగిరి, డిసెంబర్25, ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలోని తెలుగు బాపిటిస్ట్ చర్చిలో క్రిస్మస్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆయనకు సంఘకాపరి జక్కరయ్య, సంఘ పెద్దలు, సంఘస్తులు సాధరంగా ఆహ్వానంపలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ లోకరక్షకుడు అయిన యేసుక్రీస్తు జననం ప్రజలందరికీ ఎంతో మేలు చేసిందని ఆయన చూపిన దారిలో ప్రజలందరూ నడిచి మంచి మార్గాన్ని ఎన్నుకున్నవారై తమ జీవితాలను పరలోక రాజ్యాన్ని చేరే విధంగా తీర్చిదిద్దుకోవాలని తెలిపారు. యేసుక్రీస్తు బోధనలు మానవాళి మనుగడకు రక్షణ ఇచ్చే విధంగా ఉంటాయని తెలిపారు. భారీ సంఖ్యలో క్రైస్తవ సోదరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో క్రీస్తు జననం సందర్భంగా కేక్‌ను కట్‌చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ప్రతి గ్రామాల్లో, పట్టణాల్లో గల చర్చులకు కేక్‌లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సంఘకాపరి జక్కరయ్య ప్రార్ధనలు నిర్వహించి ప్రభువైన యేసుక్రీస్తు ఆశీర్వాదం పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు షేక్. గాజుల తాజుద్దీన్, కన్వీనర్ ఓబుల్‌రెడ్డి, రాష్ట్ర సాహిత్య అకాడమి అద్యక్షులు అక్కి భాస్కర్‌రెడ్డి, మట్ల లక్ష్మయ్య, ఎస్‌దాని, సంఘ కాపరులు పాల్గొన్నారు.

## జిల్లా అసోసియేషన్ కార్యదర్శిగా రమేష్‌బాబు

**కోవూరు, డిసెంబరు 25 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు జిల్లా పరిషత్ పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న రమేష్‌బాబును ఆత్మకూరులో జరిగిన బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సమావేశంలో జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఫిజికల్ డైరెక్టర్లు రమేష్‌బాబును ఘనంగా సన్మానించారు.

## క్రిస్మస్ రోజుసైతం అంగన్‌వాడీల నిరసన

**కోవూరు, డిసెంబరు 25 ప్రభాతవార్త** : కోవూరులోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట క్రిస్మస్ పర్వ దినం అయిన సోమవారం అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు తమ నిరసన కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు సుజాతమ్మ, అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ క్రీస్తు అయినా ముఖ్యమంత్రిలో చొరబడి ఆయనకు తమపై న్యాయమైన కోర్కెలు పరిష్కరించేలా చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. సుభాషిణి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ఉన్నారు.

## రైలు కిందపడి వృద్దుడు ఆత్మహత్య

**బిట్రగుంట, డిసెంబరు 25 ప్రభాతవార్త** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని తలమంచి-అల్లూరు రోడ్డు స్టేషన్ల మధ్య కి.మీ.195/10-12 పోస్టుల మధ్య దిగువ లైన్‌లో గుర్తు తెలియని వృద్దుడు ఆత్మహత్య చేసుకున్నట్లు జిఆర్‌పి పోలీసులు తెలిపారు. మృతుడు వయసు 50 నుండి 55 సంవత్సరాల మధ్య వుంటుందని గోధుమ రంగు చొక్కా, నలుపు, తెలుపు రంగుల కల్గిన లుంగీ, పింక్ కలర్, తెలుపు రంగు కల్గిన టర్కీ టవల్ ధరించి వున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## నేడు కొండబిట్రగుంటలో పౌర్ణమి గరుడ సేవ

**బిట్రగుంట, డిసెంబరు 25 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో మంగళవారం మార్గశిర పౌర్ణమి సందర్భంగా గరుడ సేవ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి, ఇవో రాధాకృష్ణలు తెలిపారు. ఈ ఉత్సవంలో భక్తులు పాల్గొని శ్రీ స్వామి వారు కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

## రిలే నిరాహారదీక్షలు చేపట్టిన అంగన్‌వాడీలు



**కావలి, డిసెంబరు 25 ప్రభాతవార్త** కోర్కెల సాధనలో భాగంగా అంగన్ వాడీ టీచర్లు, హెల్ప ర్లు చేపట్టిన నిర వధిక సమ్మె సోమవారం నాటికి 14వ రోజుకు చేరింది. కావలి ఆర్డీవో కార్యా లయం ఎదురుగా రిలేనిరాహారదీక్షలు చేపట్టారు. సిఐటియు జిల్లా ఉపాధ్య క్షురాలు ఎస్.కె. రెహనాబేగం దీక్ష చేపట్టిన వారికి పూలమాలలు వేసి దీక్షా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు 14 రోజులుగా ఆందోళన చేస్తుంటే ముఖ్యమంత్రి పరిష్కరించకపోవడం దుర్మార్గమ న్నారు. ప్రభుత్వానికి ఈ సమస్య పెద్ద భారం కాదన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు లక్షల్లో జీతాలు తీసు కుంటూ అంగన్‌వాడీలకేమో తక్కువ జీతాలు ఇచ్చి పనులు చేయమనడం అన్యాయమన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి అక్కచెల్లెళ్ళ పాలన అని చెబుతూ వారు చేసే పోరాటాలు కనపడటం లేదా అని ప్రశ్నించారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేంత వరకు ఈ పోరాటం ఉధృతమవుతుందని ఆమె హెచ్చరికలు చేశారు. దీక్షా శిబిరంలో యం.విజయలక్ష్మి, షేక్ మైమున్నీషా, డి.పెంచలమ్మ, ఎ.రజిత, ఎన్. సుజాత, కె.సుభాషిణి, వై.విజయమ్మ, యం.ప్రభావతి, కె.శాంతిలు దీక్షలు చేపట్టారు. నాయకులు పసుపు లేటి పెంచలయ్య, టి.మాల్యాద్రి, వై.కృష్ణమోహన్, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

## గ్రంధి కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన ఎమ్మెల్యే మేకపాటి



**కావలి, డిసెంబరు 25 ప్రభాతవార్త** కావలి మాజీ మున్సిపల్ చైర్మన్, మాజీ ఎయంసి చైర్మన్, టిడిపి పట్టణ అధ్యక్షులు స్వర్గీయ గ్రంధి యానాదిశెట్టి కుటుంబ సభ్యుల్ని ఉదయగిరి ఎమ్మెల్యే, టిడిపి నేత మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి పరామర్శించారు. సోమవారం రాత్రి కావలిలోని గ్రంధి నివాసానికి వెళ్లారు. గ్రంధి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రంధి కుమార్తె, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతుగంటి అలేఖ్య, ఆయన అల్లుడు పోతుగంటి శ్రీకాంత్‌లను పరామర్శించారు. గ్రంధి మృతి టిడిపి పార్టీకి తీరని లోటు అన్నారు. మంచి రాజకీయ నాయకుడిని కోల్పోయామన్నారు. ఎమ్మెల్యే మేకపాటి వెంట టిడిపి నేత పట్టాభి పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన జేబీఆర్ ప్రయోగం

**కోవూరు, డిసెంబరు 25 ప్రభాతవార్త :** కోవూరులోని జేబీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు సంబంధించి పాఠశాల విద్యార్థులు చేపట్టిన సైన్స్ ప్రయోగం రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ పాఠశాలకు చెందిన సైన్స్ ఉపాధ్యాయులు గౌస్‌బాషా ప్రత్యేకంగా చొరవ తీసుకుని విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేలా చర్యలు చేపట్టారు. ఈనెల 28, 29 తేదీల్లో కడపలో జరిగే రాష్ట్ర స్థాయి సైన్స్ వైజ్ఞానిక పోటీల్లో జిల్లా నుంచి జేబీఆర్ విద్యార్థులు రూపొందించిన బ్లైండ్ స్టిక్ ప్రాజెక్టు ఎంపికైంది. ఈ పాఠశాల విద్యార్థులు ఎస్కే చాన్‌వాజ్, నవదీప్‌లు రూపొందించిన ఈ ప్రాజెక్టు ఎంపికవడం పట్ల ప్రధానోపాధ్యాయులు శ్రీహరి సంతోషం వ్యక్తం చేశారు.

# సంగంలో హిందూ సమ్మేళన శోభాయాత్ర

**సంగం డిసెంబర్ 25 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలో సమరసతా పౌండేషన్ ఆద్వర్యంలో సంగమేశ్వరస్వామి ఆలయంలో హిందూధర్మసమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి విచ్చేసిన అతిదులను పూర్ణకుంభంతో స్వాగతించారు. ఈకార్యక్రమానికి తిరమనకొండపైన వున్న రాజరాజేశ్వరీదేవి, కాశీవిశ్వేశ్వరస్వామి పీఠాదిపతులు రాజరాజేశ్వరనాందస్వామి వ్యవహారించారు. పురవీధులలో శోభాయాత్ర పెద్దఎత్తున సాగింది. ప్రజలు కాషా జెండాలు చేతబూని భక్తి పాటలతో, భజనలతో ఊరేగింపు నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా రామజన్మభూమి నుండి వచ్చిన అక్షింతలు జనవరి 22 నుండి రామాలయ ప్రతిష్ట రోజుల గ్రామాలలో పూజంచి హిందూవులకు పంచమని అందజేశారు. ఈకార్యక్రమంలో కర్నాటి రవీంద్రరెడ్డి, కోటు రమణారెడ్డి, ఆలయ అర్చకులు గోపాలకృష్ణమూర్తి పెద్దఎత్తున మహిళలు పాల్గోన్నారు.



# ఏసుక్రీస్తు సందేశం ఆదర్శనీయం

**నెల్లూరు, డిసెంబరు25 ప్రభావార్త-విద్య** శాంతి స్వరూపుడైన యేసుక్రీస్తు సందేశం, ఆయన అనుసరించిన సుపరిపాలన ఆదర్శనీయమని మాజీ మంత్రి పొంగూరు నారాయణ, ఆయన సతీమణి రమాదేవిలు పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని సోమవారం నగర నియోజకవర్గ పరిధిలోని పలు చర్చిలను మాజీ మంత్రి నారాయణ, రమాదేవి దంపతులు చర్చిల్లో నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధనల్లో వారు పాల్గొని, ప్రజలందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. నగర నియోజకవర్గ పరిధిలోని 3వ డివిజన్ సింహపురి కాలనీలో ఉన్న ద గుడ్ న్యూస్ బాప్టిస్టు చర్చిలో మాజీ మంత్రి నారాయణ, రమాదేవి దంపతులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం 6వ డివిజన్ అరుంధతి పాలెంలోని పరలోక సన్నిధి చర్చిని సందర్శించారు. తదనంతరం 13వ డివిజన్ యనమలవారిదిన్నెలోని ఆర్‌సీఎం చర్చిలో జరిగిన ప్రార్ధనలకు హాజరయ్యారు. అదే విధంగా పలు చర్చిలను వారు సందర్శించి క్రైస్తవ సోదర, సోదరీమణులతో కలిసి ప్రార్ధనలు చేసి అక్కడి ప్రజలందరిని ఆప్యాయంగా పలకరించారు. ఆయా చర్చిలకు విచ్చేసిన వారికి పాస్టర్లు, క్రైస్తవ సోదరులు, టీడీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. పూలమాలలు, బొకేలు ఇచ్చి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆయా చర్చిలలో కేక్ కట్ చేసి అందరికి నారాయణ దంపతులు పంచిపెట్టారు. అనంతరం ఆయా చర్చిలకు అవసరమైన వసతులు, సదుపాయాలను కనుక్కొని వాటిని వెంటనే వారు అందజేశారు. దీంతో చర్చిల పాస్టర్లు, క్రైస్తవ సోదర, సోదరీమణులు నారాయణ, రమాదేవి దంపతులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా మాజీ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ క్రీస్తు జననం సర్వజనులను శాంతి మార్గంలో నడిపిందన్నారు. ప్రజలకు సుపరిపాలన అందించేందుకు దైవదూతగా యేసుక్రీస్తు భూమిపై అవతరించారని తెలిపారు. ఆయన మార్గంలోనే మహాత్మాగాంధీ శాంతి మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చేందుకు క్రీస్తు అనుసరించిన సత్యమార్గమే ఆదర్శనీయమన్నారు. బైబిల్‌లోని ప్రతివాక్యం అనుసరణీయమని చెప్పారు. ప్రభు సందేశమార్గంలో రానున్న తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సుపిపాలన అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ల విజేత రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక అనురాధ, నగర అధ్యక్షులు మామిడాల మధు, నారాయణ, విద్యాసంస్థల జీఎం విజయభాస్కర్‌రెడ్డి, పలువురు పాస్టర్లు, క్రైస్తవ సోదరులు, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.



# అదనపు ఎస్పీకి ఘనంగా వీడ్కోలు

**నెల్లూరు క్రైమ్, డిసెంబర్ 25, ప్రభాతవార్త** పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న అడిషనల్ ఎస్పీ(అడ్మిన్)హిమవతికి జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. ఉమేష్ చంద్ర సమావేశ మందిరంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఖచ్చితత్వం, ముందు చూపు దోరణితో అడ్మినిస్టేషన్ విధులు హిమవతి సమర్ధవంతంగా నిర్వహించారని అభినందించారు. జిల్లాలో బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి 19 నెలల పాటు విధులు నిర్వహించారని, ఆమె అత్యున్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించి శుభాకాంక్షలు తెలిపారు. ఏఎస్పీ హిమవతి మాట్లాడుతూ జిల్లాలో చాలా విషయాలు నేర్చుకున్నానని, తనకు సహకరించిన అందరికి, ప్రత్యేకించి ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అందరి తోడ్పాటు మరువలేనని సంతోషం వ్యక్తం చేస్తూ జిల్లా విడిచి వెళ్తున్నందుకు విచారం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లాలో ఆమె సేవలను కొనియాడి ఏఎస్పీ హిమవతిని శాలువాతో సత్కరించి మెమోంటోలు అందజేశారు. ఈ క్యాక్రమంలో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.











# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ఫోటోలు: నందా మాల్యాద్రి





## ఎస్ఐగా ఎంపికైన అపర్ణకు సన్మానం



**బుచ్చి జనవరి 25 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో ఎస్ఐగా సెలెక్ట్ అయిన చేజర్ల అపర్ణను పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె. మురళీ మోహన్‌రాజు, డాక్టర్ అవార్డు గ్రహీత చీద రాల చెన్నయ్య ఆమె ఇంటివద్ద శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మధ్య తరగతి కుటుంబలో పుట్టి,అమ్మనాన్న కలలను నిజం చేసిన అపర్ణ నేటి అమ్మాయిలకు ఆదర్శం అని అన్నారు. అపర్ణ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఆమెను శాలువా కప్పి సన్మానించి రాజ్యాంగం పుస్తకం, పుష్పగుచ్ఛం, మీఠాయిలు అందజేశారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మురళీమోహన్‌రాజు, సిహెచ్ శ్రీనివాసులు,సిహెచ్ లక్ష్మీ, అరుణ, అజిత్, ఉప్పు రామారావు, వి.వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఆడుదాం ఆంధ్రా

**బిట్రగుంట, డిసెంబరు 25 ప్రభాతవార్త** బోగోలు మండలంలోని 16 సచివాలయాల పరిధిలో ఆరు క్రీడా మైదానాలలో ఈ నెల 26 నుండి ఆడుదాం ఆంధ్రా క్రీడల్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు తెలిపారు. ఇందుకోసం మండల ప్రత్యేకాధికారుల్ని నియమించినట్లు తెలిపారు.

## 29న దేవాలయ భూములు వేలం పాట

**బిట్రగుంట, డిసెంబరు 25 ప్రభాతవార్త** బోగోలు మేజర్ పంచాయతీలోని శ్రీ చెన్నకేశవస్వామి దేవస్థానం ఆధీనంలో వున్న భూముల కౌలు వేలం పాట ఈ నెల 29వ తేదిన దేవస్థానం నందు నిర్వహిస్తున్నట్టు ఆలయ ట్రస్టీ బచ్చు కృష్ణకుమార్ తెలిపారు. ఈ వేలం పాటలో ఆసక్తి కల్గిన రైతులు పాల్గొనాలని ఆయన కోరారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**బిట్రగుంట, డిసెంబరు 25 ప్రభాతవార్త** బోగోలు మండలంలోని అన్ని గ్రామాలలోని క్రైస్తవ ప్రార్దనా మందిరాలలో ఆదివారం అర్ధరాత్రి దాటక ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక ప్రార్ధనలతో పాటు పేదలకు అన్నదానం, వస్త్రదానాన్ని నిర్వహించారు. కప్పరాళ్ళతిప్పలో ఆవుల నాగమ్మ, వెంకటయ్య జ్ఞాపకార్ధం ఆవుల చక్రపాణి కుటుంబ సభ్యులు పేదలకు అన్న దానం, వస్త్రదానాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కప్పరాళ్ళతిప్ప చర్చి గ్రామ పెద్దలు కూడా పాల్గొన్నారు.

## మారెళ్ళ శ్రీనివాస ఆచారికి ఆర్థిక సహాయం చేసిన విశ్వబ్రాహ్మణ సేవా సంఘం



**కావలి రూరల్, డిసెంబరు 25 ప్రభాతవార్త** కావలి పట్టణం బాలకృష్ణారెడ్డినగర్‌లో నివసిస్తున్న మారెళ్ళ శ్రీనివాస ఆచారి ఇటీవల ప్రమాదానికి గురై చేతికి బలమైన గాయం కావడంతో ఆసుపత్రిలో వైద్యం చేయించుకుంటున్నాడు. ఈ విషయం తెలుసుకున్న కావలి పట్టణ, మండల విశ్వబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు పుత్తూరు సుధాచారి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు సోమవారం శ్రీనివాస ఆచారికి 18 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. శ్రీనివాస ఆచారి కుటుంబానికి ఎల్లప్పుడు అండగా వుంటామని అధ్యక్షులు పుత్తూరు సుధాచారి తెలిపారు. విశ్వబ్రాహ్మణ సేవా సంఘం ఎవరికి ఏ కష్టం వచ్చినా మేం వున్నామన్న ధైర్యాన్ని ఇస్తు ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ, మండల విశ్వబ్రాహ్మణ సేవా సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో జనసేన నేత అళహరి సుధాకర్



**కావలి రూరల్, డిసెంబరు 25 ప్రభాతవార్త** కావలి పట్టణ 11వ వార్డులో జనసైనికుల ఆహ్వానం మేరకు కృపా సత్య ప్రార్దన మందిరంలో క్రైస్తవ సోదర, సోదరీమణులతో కలిసి సోమవారం జరిగిన క్రిస్మస్ వేడులలో కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ ఆ పార్టీ నాయకులు, జనసైనికులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాస్టర్‌కి 10 వేల రూపాయల నగదును అళహరి సుధాకర్ చర్చి కోసం అందజేశారు. అనంతరం అళహరి మాట్లాడారు. దైవకుమారుడు యేసుక్రీస్తు స్వర్గంలో తన రాజ్యాన్ని విడిచి మన కోసం మానవుడిగా భూమిపై జన్మించారని తెలిపారు. యేసు జీవితం మానవాళికి అధికార కాంక్ష కాదు త్యాగాన్ని బోధిస్తుందని తెలిపారు. యేసుప్రభు ఆశీస్సులు ప్రతి ఒక్కరికి వుండాలని కోరుకుంటున్నానని తెలిపారు. జనసేన కావలి పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయి, 11వ వార్డు అధ్యక్షులు జ్యోతి ప్రభాకర్, మాల్యాద్రి, పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షులు ఆలా శ్రీనాధ్, బెల్లంకొండ మస్తాన్, శరణ్, తిరుమలశెట్టి సుధీర్, కృష్ణయ్య, ప్రవీణ్, నవీన్, శ్రీను, రాజా, సంతోష్, విక్రమ్, మల్లికార్జున్, బాబు, అజయ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు దీవెనలు దైవజనులపై ఉండాలి



**కావలి, డిసెంబరు 25 ప్రభాతవార్త** ఏసుక్రీస్తు దీవెనలు దైవజనులపై వుండాలని పిఎస్‌ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి సుధాకర్ తెలిపారు. క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం కావలి నియోజకవర్గంలోని చర్చిలకు కేక్‌లు అందజేశారు. క్రైస్తవ సోదరులు అత్యంత పవిత్రతో జరుపుకునే క్రిస్మస్ పండుగ నాడు ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో వుండాలని కోరారు.

## ప్రత్యేక ప్రార్ధనల్లో విశ్రాంత డిఎంఅండ్‌హెచ్‌వో మాసిలామణి



**దుత్తలూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త** :మండలంలోని తెడ్డుపాడు గ్రామంలో ఉన్న తెలుగు బాప్టిస్టు చర్చిలో జరిగిన క్రిస్మస్ పండుగ సందర్భంగా జరిగిన ప్రత్యేక ప్రార్ధనలో విశ్రాంతడి ఎంఅండ్‌హెచ్‌వో మాసిలామణి ముఖ్య అథిధిగా పాల్గొన్నారు.పాస్టర్ ఆనంద్‌రావు నేతృత్వంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొని ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయమని అన్నారు.పాపులను రక్షించడం కోసమే ప్రభువు జన్మించారనీ,ఆయన నీడలో ప్రతి ఒక్కరు భయంతో ఒరిగిన యోడల ఆయన అందరిని రక్షించునని వాక్యము పఠించారు.అనంతరం ఎస్సీ కాలనీలోని 100 మందికి దుప్పట్లను ఆయన అందజేశారు.ఈ కార్యక్రమములో చర్చి కమీటీ సభ్యులు వందనం,చిన్న బాబు,ఎఫ్ర తా,ఎసన్న,ఆం తోని బాబు,రమేష్,తాళ్ళూరి.జయరాజ్,సచివాలయ కన్వీనర్ తాళ్ళూరి.రాజామోహన్‌పాల్గొన్నారు.

## గిన్నీస్ వరల్డ్ రికార్డులో పేర్లు నమోదు కావడం అభినందనీయం



**కావలి, డిసెంబరు 25 ప్రభాతవార్త** గిన్నీస్ వరల్డ్ రికార్డులో పేర్లు నమోదు కావడం ఎంతైనా అబి.నందనీయమని డాక్టర్ బెజవాడ రవికుమార్, డాక్టర్ పి.శివప్రసాద్‌లు తెలిపారు. కావలి పట్టణం వెంగళరావునగర్‌లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో సోమవారం ఈ సంస్థ నృత్య కళానిలయం నాట్యాచారిణి గంగపట్నం లిఖిత, శిష్యులు హరిణి, గాయత్రి, శివనాగేశ్వరి, దుర్గాపావని, రిషిత, రక్షితలకు అభినందన కార్యక్రమం జరిగింది. వారికి జ్ఞాపికలు అందజేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డాక్టర్ బెజవాడ రవికుమార్, డాక్టర్ పి.శివప్రసాద్‌లు మాట్లాడారు. తెలంగాణా గచ్చిబౌలి స్టేడియంలో భారత్ ఆర్ట్ అకాడమి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి జరిగిన గిన్నీస్ వరల్డ్ రికార్ట్ బుక్ నమోదుకై 7 వేల 300 మంది కూచిపూడి నృత్య కళాకారులతో కూచిపూడి కళావైభవం మహా బృంద నాట్య ప్రదర్శన జరిగిందని తెలిపారు. ఈ నృత్య ప్రదర్శనలో సంయుక్త నృత్య కళానిలయం నాట్యాచారిణి గంగపట్నం లిఖిత, శిష్యులు హరిణి, గాయత్రి, శివనాగేశ్వరి, దుర్గాపావని, రిషిత, రక్షితలు పాల్గొని నృత్య ప్రదర్శన చేశారన్నారు. వీరందరి పేర్లు గిన్నీస్ వరల్డ్ రికార్డులో నమోదు కావడం చాలా సంతోషంగా వుందన్నారు. అంతరించిపోతున్న కళలను పిల్లలకు నేర్పిస్తున్న తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమానికి సహాయం అందజేసిన దాతలు సిద్దార్ద మణికంఠ, రూపశ్రీలకు ధన్యవాదాల్ని నాట్యాచారిణి లిఖిత తెలిపారు.

## మాధవరపు నాగేంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో చీరలు పంపిణీ



**వరికుంటపాడు,డిసెంబర్ 25,ప్రభాతవార్త :** మండలంలోని రామాపురం గ్రామ పంచాయతీలో మాధవరపు నాగేంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ మాధవరపు నాగరాజు,ఆయన కుమార్తెలు నాగ తనిష్వి,నాగ వినిష్వి లు సోమవారం ఎస్సీ కాలనీ క్రిస్మస్ పండుగ సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు.పండుగ నాడు అందరూ ఆనందంగా ఉండి పండుగను నిర్వహించుకొవాలనే ఉద్దేశంతో ట్రస్ట్ చైర్మన్ మాధవరపు నాగరాజు గ్రామంలోని ఎస్సీ కాలనీ ఉన్న 120 మందికి చీరలను అందజేశారు.ఈ ట్రస్ట్ సేవలు గత ఆరు సంవత్సరాలుగా వివిధ రకాలుగా గ్రామంలో పలు సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారనీ గ్రామస్తులు ట్రస్ట్ చైర్మన్ మాధవరపు నాగరాజు ను అభినందించారు.ఈ కార్యక్రమములో ట్రస్ట్ సభ్యులు ఆరికొండ వెంకటరత్నం,సందిరెడ్డి మాధవరావు,శ్రీనివాసులు,చంద్రమౌళి.పాల్‌రాజు.ఓబులాపురం అగస్టిన్,మాలకొండయ్య,బుజ్జి,బాబ్జి,ఉదయ్,ఐజాక్,స్వర్ణమాలకొండయ్య,పాస్టర్‌లుగురవయ్య,తిమోతి సుధాకర్,ప్రభాకర్,మోసే,లోకయ్య,ఐజాక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**వరికుంటపాడు,డిసెంబర్ 25,ప్రభాతవార్త** : పవిత్ర దినంగా క్రైస్తవ సోదరులు నిర్వహించుకునే క్రిస్మస్ పండుగను మండలంలో ఘనంగా నిర్వహించుకున్నారు.మండలంలోని గువ్వాడి, కాంచెరువు,బోయమడుగుల,జడదేవి,వరికుంటపాడు, తిమ్మారెడ్డిపల్లి,రామాపురం,విరువూరు, తోటలచెరువుపల్లి గ్రామాల్లో క్రిస్మస్‌ను భక్తి శ్రద్దలతో నిర్వహించుకున్నారు. విరువూరు ఎస్సీ కాలనీ ఉన్న తెలుగు బాప్టిస్టు చర్చిలో సంఘ కాపరి గుబిలి బాలస్వామి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులతో పరివర్తన అనే నాటకం ప్రదర్శించారు.వీరికి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గుబిలి రమణయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు గుబిలి ప్రవీణ్ బాక్సులను బహుమతులుగా అందజేశారు.ఈ కార్యక్రమములో స్థానికులు గుబిలి రత్తయ్య, యోసు రత్నం,వెంకటరమణయ్య,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## చర్చిలలో ఘనంగా క్రిస్మస్ ప్రార్ధనలు



**బుచ్చి డిసెంబర్ 25 ప్రభాతవార్త** క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని బుచ్చిరెడ్డిపాళెంలోని రాఘవరెడ్డి నగర్ కాలనీ వద్ద వున్న లెమెన్స్ ఇవాంజికల్ పెలోషిప్ ఇంటర్నెషనల్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాస్టర్ బకీర్ జయరావ్ క్రీస్తు సందేశాన్ని వినిపించారు. లోకంలో శాంతిని పంచడానికి ఏసుక్రీస్తు మానవ రూపంలో వచ్చారని ఆయన తెలియజేశారు.ఈ సందర్భంగా చిన్నారులు క్రిస్మస్ గీతాలను ఆలపించారు.చిన్నారులు నృత్యాలు చేశారు. క్రిస్మస్ కేకును కట్ చేసి అందరికి పంచిపెట్టారు.

## ఘనంగా క్రిస్‌మస్ వేడుకలు



**కలిగిరి, డిశెంబర్25, ప్రభాత వార్త:**క్రిస్‌మస్ వేడుకలను క్రైస్తవ సోదరులు ఎంతో ఘనంగా జరుపుకున్నారు. క్రిస్‌మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం మండలంలోని అనేక చర్చల్లో ప్రత్యేక ప్రర్దనలు జరు పుకున్నారు. ఈ సందర్బర్బంగా ఏసుక్రీస్తు జననం గురించి మతపెద్దల్లు చర్చిల్లో వినిపించారు. నంతరం పేదలకు వస్త్ర దానాలు, అన్నదాన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించారు.క్రిస్‌మస్‌ను పురస్కరించుకొని హిందూ, ముస్లీం సోదరులు క్రైస్తవ సోదరులకు క్రిస్‌మస్ శుభాకాంక్షలు తెలియ జేశారు.

## గండిపాలెం చర్చిలో ఘనంగా నిర్వహించిన క్రిస్మస్ వేడుకలు



**ఉదయగిరి,డిసెంబర్25,ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని గండిపాలెంలో గల నూతన తెలుగు బాంప్టిస్ట్ చర్చిలో తాతపూడి సురేష్,పాస్టర్ జి.దేవసహాయం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.24వ తేదీ సాయంత్రం నుండి చర్చిలు విద్యుత్ దీపాలంకరణలతో ముస్తాబు చేసి ఆహ్లాదకరమైన వాతావరణంలో క్రైస్తవ సోదరులు క్రిస్మస్ పండుగను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించుకున్నారు.ఈ పండుగను పురస్కరించుకుని కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ తన ట్రస్ట్ సభ్యులైన జల్సాయాదవ్ చేత సంఘానికి స్వీట్లు పంపించడం జరిగింది.కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ తరుపున క్రైస్తవులకు,సంఘస్తులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంఘ ట్రెజరర్ గొల్లపల్లి ప్రసాద్ తమ సంఘానికి పండుగ సందర్భంగా స్వీట్లు అందించిన కాకర్ల సురేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## స్వర్ణ వెంకయ్య ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**నెల్లూరు టౌన్, డిసెంబర్ 25, ప్రభాతవార్త** నెల్లూరు నగరంలోని 32,33 డివిజన్‌ల నందు గల వెంగళరావు నగర్ బి బ్లాక్‌లో సోమవారం మాల మాహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ నెల్లూరు కార్పొరేటర్ ,రైల్వే బోర్డు మెంబరు, స్వర్ణ వెంకయ్య ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నెల్లూరు పార్లమెంటు సభ్యులు,నెల్లూరు రూరల్ నియోజ కవర్గం ఇన్‌ఛార్జీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వర్ణ వెంకయ్య,ఆదాల ప్రభాకర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఆదాల ప్రభాకర్‌రెడ్డిచే భారీ ఎత్తున కేక్ కట్ చేయించారు. అనంతరం ఆదాల ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదుగా పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. మధ్యాహ్నం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు కేంద్ర సహకార బ్యాంకు మాజీ చైర్మన్ ఆనం విజయ్‌కుమార్‌రెడ్డి, నెల్లూరు నగర మేయర్ పొట్లూరి స్రవంతి జయవర్ధన్, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర వైఎస్సార్‌సీపీ కార్యదర్శి వైవి రామిరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్‌పర్సన్ కోటేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర బీసీ కార్యదర్శి సీహెచ్ హరిబాబు యాదవ్, పద్మ యాదవ్, ఏఎంసీ మాజీ చైర్మన్ యేసునాయుడు, కార్పొరేటర్ అవినాష్, మేఘనాథ్, సత్తార్, డివిజన్ ఇన్‌చార్జీలు, వైసీపీ నాయకులు ,కార్యకర్తలు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీజేపీ జెండా ఆవిష్కరణ



**నెల్లూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త– వైద్యం** దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి జన్మదిన సందర్భంగా నగర నియోజకవర్గ పరిధిలో వెంకటేశ్వరపురం కూడలిలో భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొట్లూరు శ్రీనివాసులు భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ నగర్ మండల అధ్యక్షులు వెంకటేష్, బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.శ్రీనివాసులు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ నాయుడు, యువమోర్చ అధ్యక్షులు గుత్తా అశోక్ నాయుడు, ఎస్టీ మోర్చ జిల్లా అధ్యక్షులు చాచ్చులా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జలదంకిలో వాజ్‌పేయి జయంతి వేడుకలు



**జలదంకి,డిశంబర్25,ప్రభాతవార్త:**మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగ మండల కేంద్రమైన జలదంకిలో వేడుకలు జరిగాయి.మండల బిజెపి శాఖ ఆద్వర్యంలో సోమవారం స్తానిక ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘన.నివాళుల ర్పించా రు.కేక్ కట్‌చేసి స్వీట్లు పంచిపెట్టారు.పార్టీ జండాను ఆవిష్కరించారు.జోహార్ వాజ్‌పే యి, జిందాబాద్ బారతీయ జనతాపార్టీఅన్న నినాదాలు చేశారు.దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తుచేశారు.పార్టీ నాయకులు కార్యకర్తలు,సానుబూతి పరులు పాల్గొన్నారు.

## ఘనంగ క్రిస్‌మస్ సంబరాలు



**జలదంకి,డిశంబర్25,ప్రభాతవార్త:**క్రిస్‌మస్ వేడుకలు జలదంకి మండలంలో సోమవారం ఘనంగ జరుపుకున్నారు.ఆయా గ్రామాలలో ఉదయం నుంచే ఏసుక్రీస్తు సందేశాలను వల్లిస్తు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.హిందూ,ముస్లిం సోదరులుకూడా విసెష్ తెలిపారు.ముఖ్యంగ క్రిస్టియన్ యువత ప్రత్యేక ఆకర్షణగ నిలిచారు.చర్చీలకు వెళ్ళి ప్రార్ధనలు చేశారు,ఏసుక్రీస్తు ప్రభువు సందేశాలను గూర్చి ఫాస్టర్లు వివరించారు.ఈసందర్బంగ క్రీస్తు ప్రత్యేక కీర్తనలు ఆలపించి అందరిని అలరించారు.స్వీట్లు పంచిపెట్టారు.

## కిస్మస్ కేక్‌లు పంపిణి



**జలదంకి,డిశంబర్25,ప్రభాతవార్త:**క్రిస్‌మస్ పర్వదినం సందర్బంగ సోమవారం వైసిపి నాయకులు కేక్‌లను అందజేశారు.మండల పార్టీ అద్యక్షుడు పాలవల్లి మాలకొండారెడ్డి,సొసైటి అద్యక్షుడు రవిరెడ్డి,పార్టీ జిల్లా ప్రచారకార్యదర్శి ఇస్కా మదన్‌మోహన్‌రెడ్డి,మండల సచివాలయాలకన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ,ఎస్‌వి శేషారెడ్డి తదితరులు ఆయా గ్రామాల చర్చీలకు వెళ్ళి ప్రార్ధనలలో పాల్గొని శుభాకాంక్షలను తెలిపారు. కేక్‌లను అందజేశారు.ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాలరెడ్డి క్రైస్తవ సోదరులకు పంపిన సందేశాలను తెలియజేశారు.

## కొత్త పింఛన్లు పరిశీలించిన ఎంపీడీవో

**కోవూరు, డిసెంబరు 25 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో వృద్ధులకు , వికలాంగులకు, వితంతువులకు నూతనంగా మంజూరైన పింఛన్లను సోమవారం కోవూరు ఎంపీడీవో శ్రీహరి నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన లేగుంటపాడు, ఇనమడుగు, తదితర గ్రామాల్లో నూతన పింఛన్లు రికార్డు చేసుకున్న వారి ఇంటికి వెళ్లి నిశితంగా పరిశీలించారు.

## డియం ఛానల్‌లో గుర్తు తెలియని మృతదేహం



**బిట్రగుంట, డిసెంబరు 25 ప్రభాతవార్త** బోగోలు మండలం నాగులవరం గ్రామ సమీపాన డియం ఛానల్‌లో సోమవారం గుర్తు తెలియని మృతదే హాన్ని కనుగొన్నట్లు బిట్రగుంట పోలీసులు తెలిపారు. స్థానికులు అందించిన సమాచారం మేరకు ఆ ప్రాంతానికి వెళ్లి పరిశీలించగా సుమారు 35 సంవత్సరాల వయసు గల మృతదేహాన్ని గుర్తు చేసినట్లు తెలిపారు. నలుపు రంగు ఫ్యాంట్, పసుపు రంగు టీషర్ట్ ధరించి వున్నాడని, సుమారు నాలుగైదు రోజుల క్రితం ఈ కాలువలో పడి వుంటాడని తెలిపారు. మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం కావలి ఏరియా వైద్యశాలకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వేడుకగా గంధమహోత్సవం





**బుచ్చి డిసెంబర్ 25 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం ఖాజనగర్‌లో వైభవంగా గంధమహోత్సవం నిర్వహించారు. ఆస్తానయో ఖాదరియా నుండి మేళతాళాలతో పూలతో అలంకరించిన గుమ్మటంతో అత్యంత వైభవంగా గందమహోత్సవం బయలుదేరి ఆస్తాన యే చిష్తియాకు చేరుకుంది. మూడు రోజులు ఈకార్యక్రమాలు అత్యంత వేడుకగా జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. పీఠాదిపతి అయిన ఖాజా అబుల్ ఇర్ఫాన్ షా మహ్మమద్ అబ్దుల్ అజీజ్‌ఖాలిది నాయకత్వంలో అన్ని కార్యక్రమాలు నిర్వహించారు. గంధమహోత్సవంలో అనేక మంది అద్యాత్మిక గురువులు పాల్గొన్నారు. మూడు రోజులు ఖవాలీలు పాట కచ్చేరి, ఆధ్యాతిక సభలు,పవిత్ర గ్రంధమైన ఖురాన్ పఠనం, నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికి సహపంక్తి బోజనాలు ఏర్పాటు చేశారు.

## ఘనంగా అటల్ బీహారి వాజ్‌పాయి జయంతి వేడుకలు



**చేజర్ల డిసెంబర్ 25 ప్రభాతవార్త** మం డలకేంద్రమైన చేజర్ల బస్టాండ్ సెంటర్‌లో బి జెపి మండలాద్యక్షులు బాస్కర్‌రెడ్డి ఆద్వర్యం లో సోమవారం మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజ్‌పాయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా వాజ్‌పాయి చిత్రప టానికి పూలమాల వేసి నివాళులర్పించా రు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన బిజెపి జెండాను జిల్లా అద్యక్షులు ఆవిష్కరించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుంకు బాలయ్యానాయుడు హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మన దేశానికి విశిష్ట సేవలు అందించిన మాజీ ప్రధాని మంత్రి అట ల్‌బీహారి వాజ్‌పాయి లేని లోటు ఇటు దేశానికి,మన రాష్ట్రానికి ఉందన్నారు. దేశంలో ప్రతి ఒక్క పార్టీ నా యకులను, అన్ని మతాలను గౌరవిస్తు అందర్ని ఒకతాటిపైకి తీసుకొనివచ్చి,భారతదేశాన్ని శక్తి వంతమైన దేశంగా మార్చి ప్రపంచ దేశాలు గుర్తించే విధంగా చేశారని వారు కొనియాడారు.గ్రామీణ ప్రాంతాల ప్రజల కోసం ఎన్నో సంక్షేమపధకాలు ప్రవేశపెట్టిన ఘనత ఆయనకు దక్కుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో బిజెపినాయకులు స్వీట్లు పంచిపెట్టారు.ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు కామంచి భద్రయ్య, కోటిరెడ్డి, పెంచలయ్య, వరికూటి ప్రేమ్‌చంద్, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలపై అంబ్కేర్ విగ్రహానికి వినతి



**కలువాయి డిసెంబర్ 25 ప్రభాతవార్త** సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఒప్పంద పొరుగు సేవల ఉద్యో గుల ఐక్య వేదిక ఆద్వర్యంలో వారి సమస్యలు మీ ద ప్రభుత్వం స్పందించకపోవడంతో సోమవారం జెఎసి పిలుపు మేరకు స్దానిక బస్టాండ్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజే శా రు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నాలుగు న్నార సంవత్సరాలుగా వేతనాల పెంపుదుల లేదని నెలనెల వేతనాలు ఇవ్వడం లేదని వారు తెలిపారు. సమాన పనికి సమానం వేతనం సుప్రీం కోర్టు తీర్పు అమలు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని వారు కోరారు. వీరికి మద్దతుగా సంఘీభావంగా ఏపిటిఎప్ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ బొట్ల కోటేశ్వరరావు, జి.వి .మురళీకృష్ణా, ప్రజా సంఘాల నాయకులు, నిజమాల ప్రసాద్,జిల్లా సమగ్ర శిక్షా ఉప్పంద పొరుగు సేవల జిల్లా జెఎసి నాయకులు తుమ్మల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏడిపిఎస్ 28 వ వార్షికోత్సవ వేడుకలు



**కలువాయి డిసెంబర్ 25 ప్రభాతవార్త** అంబేద్కర్ ధర్మపోరాట సమితి 28 వ వార్షికోత్సవ వేడుకలను సోమవారం కలువాయిలోని బస్టాండ్ కూడలి నందు కలువాయి మండల శాఖ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఏడిపిఎస్ జిల్లా అద్యక్షులు నిజమాల ప్రసాద్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఏడిపిఎస్ స్దాపించి 28 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్బంగా ఈకార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక కన్వీనర్ జి.వి మురళీకృష్ణా,వార్డు మెంబర్ సూరిపోగు నరసింహులు,సురేష్,నాగేశ్వరరావు,ఏడిపిఎస్ మండల నాయకులు, రేవూరు శ్రీనివాసులు, సోకా రమణయ్య,పృద్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిన గొప్ప ప్రధాపి వాజ్‌పేయి



**కావలి, డిసెంబరు 25 ప్రభాతవార్త** భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిన గొప్ప ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి అని బిజెపి నేతలు కొనియాడారు. సోమవారం బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో వాజ్‌పేయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కావలి ఏరియా వైద్యశాలలో రోగులకు, బాలింతలకు, గర్భిణీలకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర సంయుక్త కోశాధికారి, బివోటి సభ్యులు కందుకూరి వెంకట సత్యానా రాయణ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ జిల్లా అధ్యక్షుడు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్, బిజెపి పట్టణ అధ్యక్షుడు కుట్టుబోయిన బ్రహ్మానందం, కావలి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ సి.వి.సత్యంలు పాల్గొని మాట్లాడారు. వాజ్‌పేయికి పద్యాలు రాయడం చాలా ఇష్టమన్నారు. చదువుకునే రోజుల్లో ఆర్‌ఎస్‌ఎస్‌లో చేరి రాజకీయాల వైపు ఆయన పయనం మళ్లిందన్నారు. ప్రధానిగా రాణించారన్నారు. ప్రజల ప్రశంసలు అందుకున్నారన్నారు. ఆయన చరిత్ర మనందరికి దిశ,నిర్దేశమన్నారు. ఆయన ఎన్నో చరిత్రలు సృష్టించారన్నారు. ఆయనకు భారతరత్న అవార్డు లభించిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ వాజ్‌పేయి ఆశయాల సాధనలో పయనిస్తున్నారన్నారు.ఆయన పుట్టిన రోజు డిసెంబరు 25న సుపరిపాలన దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు మందా కిరణ్‌కుమార్, లక్కరాజు భాస్కర్, కుట్టుబోయిన మాధవరావు, కామినేని ఉదయలక్ష్మి, తూమాటి తిరుపతిస్వామి, జలదంకి విజయ్‌కుమార్, మందా శ్రీనివాసులు, పసుపులేటి సుధాకర్, గుంజి వాసు, షేక్ మస్తాన్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నిర్లక్ష్యంతో బలిజ సామాజికవర్గం బలి



**నెల్లూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త- వైద్యం** వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత జగన్ నిర్లక్ష్యంతో బలిజ సామాజిక వర్గం బలైందని తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నగరంలోని టౌన్ హాల్‌లో అట్టహాసంగా రాయలసీమ బలిజ ఆత్మగౌరవ మహాసభ జరిగింది. విశిష్ట అతిధులుగా మాజీ మంత్రి నారాయణ, రమాదేవి దంపతులు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించారు. రాయలసీమ బలిజ మహాసభ క్యాలెండర్ ఆవిష్కరణ, ప్రతిభా పురష్కారాలు అందజేత 2024లో టీడీపీ ప్రభుత్వం రాగానే నెల్లూరులో బలిజభవనం సంపూర్ణంగా పూర్తి చేస్తామని నారాయణ వెల్లడించారు. నెల్లూరు టౌన్‌హాల్‌లో అట్టహాసంగా రాయలసీమ బలిజ మహాసభ జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధిగా మాజీ మంత్రి పొంగూరు నారాయణ, రమాదేవి దంపతులు హాజరై నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మెరిట్ కలిగిన పేద విద్యార్థులకు ఉపకార వేతనాలతో పాటు పలువురికి బలిజ బంధు పురష్కారాలు, ప్రతిభ పురష్కారాలను అందజేశారు. ఈ క్రమంలో నారాయణ, రమాదేవి దంపతులను ప్రత్యేకంగా రాయలసీమ బలిజ మహాసభ ఆధ్వర్యంలో నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. అనంతరం సభ నిర్వాహకులను నారాయణ శాలువాలు కప్పి సన్మానించారు. రాయలసీమ బలిజ మహాసభ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నెల్లూరు జిల్లాతో పాటు అనంతపురం, కడప, కర్నూలు, ఇత్తూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నారాయణ మాట్లాడుతూ బలిజ, కాపుల అభ్యున్నతికి టీడీపీ హయాంలో చంద్రబాబునాయుడు పెద్ద పీట వేశారని తెలిపారు. నెల్లూరులో ప్రత్యేకంగా బలిజ భవనంతో పాటు అనుసంధానంగా ఎంతో సౌకర్యవంతంగా హాస్టల్‌ను సైతం ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. అయితే వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా బలిజలకు తగిన ప్రాధాన్యత ఇవ్వకపోగా అర్ధాంతంగా కొంత మేర ఆగిన నెల్లూరు బలిజ భవన్‌ను టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పూర్తి చేస్తామని మాట ఇచ్చారు. ఈ క్రమంలో రాయలసీమ బలిజ మహాసభ ఆధ్వర్యంలో పేద బడుగు, బలహీన వర్గాల విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. పలు సేవా కార్యక్రమాలతో పాటు ప్రతిభావంతులకు పురష్కారాలు, ప్రోత్సాహకాలు అందజేయడం గొప్పవిషయమని నిర్వాహకులను ఆయన కొనియాడారు. విద్యార్థులు మంచిగా చదువుకుని ఉన్నత స్థితికి ఎదగాలని సూచించారు. అలాగే మంచి మంచి కార్యక్రమాలు నిర్వహించాలని సభ నిర్వాహకులకు తెలియజేశారు. 2024 ఎన్నికల్లో అందరూ తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇచ్చి అఖండ మెజార్టీతో గెలిపించాలని నారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షులు మామిడాల మధు, రాయలసీమ బలిజ మహాసభ నిర్వాహకులు, పలువురు టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## క్రీడాపోటీల్లో సత్తా చాటిన పంచాతీ కార్యదర్శి చక్రం వెంకటేశ్వర్లు



**ముత్తుకూరు, డిసెంబర్25, ప్రభాతవార్త** విధినిర్వహణలో సమర్ధవంతంగా నిర్వహిస్తూ క్రీడాకరులను ప్రోత్సహిస్తున్న ముత్తుకూరు పంచాయతీ కార్యదర్శి చక్రం వెంకటేశ్వర్లు ఉలవపాడు మండలంలో 24,25వ తేదీల్లో జరిగిన 43వ ఏపి స్టేట్ మాస్టర్స్ అథెంటిక్స్ ఛాంపియన్‌చిప్‌లో 100 మీటర్,ట్రిపిల్ జంప్‌లో సత్తా చాటిన సందర్భంగా అధికారులతో పాటు పంచాయతీ కార్యదర్శులు ఆయనను అభినందించారు.భవిష్యత్తులో క్రీడల్లో రాణించాలని ఆయనను ఆకాక్షించారు.

## అంబేద్కర్‌నగర్ చర్చిలో క్రిస్మస్ పర్వదినం వేడుకలు



**బుచ్చి డిసెంబర్ 25 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం అంబేద్కర్‌నగర్ (సజీవ సువార్త సహనం చర్చిలో) క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని క్రైస్తవసోదరులు ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.పాస్టర్ కె.ప్రసాద్ ప్రార్ధనలు చేశారు. క్రీస్తు సందేశాన్ని తెలియజేశారు. భక్తి గీతాలు ఆలపించారు.అనంతరం కేకును కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో సూదల వెంకటరమణయ్య, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెదనాన్న కనబడడం లేదంటు పోలీసులకు ఫిర్యాదు



**బుచ్చి డిసెంబర్ 25 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంకి చెందిన మునగాల వెంక టరెడ్డి (70) కనబడడం లేదంటు ఆయన తమ్ముడు కుమారుడు మునగాల మల్లికార్జునరెడ్డి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నిత్యం వాకింగ్‌కి వెళ్లే ఆయన సోమవారం ఉదయం 6 గంటలకు వాకింగ్‌కి వెళ్లి కనబడకుండా పోయారని వారు పిర్యాదు చేసినట్లు విలేఖర్లకు తెలియజేశారు.











మంచుతెరల్లో సూర్యాస్తమయం.. ఆ సుందరదశ్యం మాటల్లో చెప్పలేం. ఇంక పల్లెటూర్లో పచ్చని పైర్లు, చుట్టూ తాటిచెట్లు, మంచుతుంపర్ల మధ్య భానుడు బంగారువర్ణంతో ఉన్న అందమైన దృశ్యాలను ప్రభాతవార్త క్లిక్‌మనిపించింది.

ఫోటోలు: నందా మాల్యాద్రి





